క్లుప్తంగా

కిడ్నీ వ్యాధిగ్రస్తుడికి ఆర్థిక సాయం



శ్యాంకుమార్‌కు సాయం అందజేస్తున్న దృశ్యం

మందస: మూలిపాడు గ్రామానికి చెందిన యువకుడు తెలుకల శ్యామ్‌కుమార్ కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. చిన్నప్పుడే తల్లిని కోల్పోయిన ఈయన పేదరికంతో ఇబ్బంద పడుతున్నాడు. విషయం తెలుసుకున్న సోంపేట మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన తెలుకల సంక్షేమ సంఘం నాయకులు ఆదివారం రూ.17,500 ఆర్థిక సాయం అందజేశారు. శ్యామ్‌కుమార్‌ను దాతలు ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు తెలుకుల భీమారావు, దామోదరం, శ్యామలరావు, తారకేశ్, దుదిష్టి, ఆనందరావు, భువనేశ్, భైరాగి, స్థానిక కులపెద్దలు చక్రపాణి, బుధియా పాల్గొన్నారు.

సామాజిక సేవకులకు సత్కారం



సామాజిక సేవకులను సత్కరిస్తున్న సంఘ సభ్యులు

టెక్కలి: వివిధ సామాజిక సేవలతో నిరుపేదలను ఆదుకుంటున్న పలువురు సామాజిక సేవకులను ఆదివారం సత్కరించారు. పట్టణానికి చెందిన అభయం యువజన సేవా సంఘం ఐదు వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా సత్కరించి వారి సేవలను కొనియాడారు. అలాగే అభయం యువజన సేవా సంఘం సభ్యులను కూడా సన్మానించారు. యువజన సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

నారాయణస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

సోంపేట: పలాసపురం గ్రామంలో కొలువై ఉన్న కపిలేశ్వర విరించి నారాయణస్వామి దేవాలయంలో పుష్య ఆదివారం సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగాయి. స్వామి దర్శనానికి భక్తులు పోటెత్తారు. నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల నుంచి భక్తులు ఆదివారం వేకువ జామునుంచే స్వామి వారిని దర్శించుకుని పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

దుప్పట్లు పంపిణీ

సోంపేట: సోంపేట మేమున్నాం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 50 మంది నిరుపేదలకు దుప్పట్లు, పండ్లు, రొట్టెలను ఆదివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు తెలుకుల కృష్ణారావు, ఉపాధ్యక్షుడు తడక మాధవ్, సంస్థ ప్రతినిధులు చంద్రశేఖర్, రాము, దేవేంద్ర, తిరుపతిరావు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో అంబలం పూజ



అంబలం పూజలో అయ్యప్ప భక్తులు

ఇచ్ఛాపురం రూరల్: బలరాంపురంలో అయ్యప్ప భక్తులు ఆదివారం భక్తి శ్రద్ధలతో అంబలం పూజ నిర్వహించారు. అధికసంఖ్యలో అయ్యప్పస్వాములు పాల్గొని భక్తి గీతాలు ఆలపించారు. గురుస్వామి ఆశి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు ఆశి మంథాకిణి పాల్గొన్నారు.

ఉత్సాహంగా వన భోజనాలు

కంచిలి: కంచిలి కళింగ కోమట్ల వన భోజనాల కార్యక్రమం ఆదివారం ఉత్సాహవంతంగా జరిగింది. గొల్లగండి సముద్ర తీరంలో ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు కళింగ కోమట్లు కుటుంబాలతో సందడి చేశారు. సాంస్కృతిక ప్రదర్శనలతో గడిపారు.

పోటెత్తిన పర్యాటకులు

ఇచ్ఛాపురం రూరల్: నూతన సంవత్సరంతో పాటు ఆదివారం కావడంతో ఆంధ్రా–ఒడిశా సరిహద్దు స్వర్ణాపురం బీచ్‌కు పర్యాటకులు పోటెత్తారు. ఇరు రాష్ట్రాల నుంచి భారీగా పర్యాటకులు వచ్చి సముద్ర తీరంలో ఉల్లాసంగా గడిపారు. ఎటువంటి ఆవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఒడిశా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

వినూత్నంగా నూతన సంవత్సరానికి స్వాగతం



కాశీబుగ్గ : పలాస మండలం రామక్రిష్ణాపురం గ్రామంలోని ఓ ప్రైవేటు పాఠశాల విద్యార్థులు నూతన సంవత్సరానికి వినూత్నంగా స్వాగతం పలికారు. హ్యాపీ న్యూ ఇయర్ అక్షర ఆకృతిలో కూర్చొని శుభాకాంక్షలు తెలియజేశారు.

ఊరూరా నూతన సందడి



సోంపేట ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్‌కు శుభాకాంక్షలు చెబుతున్న ఎంపీడీవో బి.వెంకటరమణ, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది



కవిటి:శిలగాంలో ఎంపీపీ కడియాల పద్మ, ప్రకాష్‌లకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న మండలపరిషత్ కార్యాలయ సిబ్బంది



కవిటి: ఏపీజీఎల్‌ఐసీ చైర్మన్ నర్తు రామారావుకు శుభాకాంక్షలు చెబుతున్న మహిళలు, ప్రజాప్రతినిధులు, అధికారులు



పలాస: మంత్రి సీదిరి అప్పలరాజుకు గజమాలతో శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఎంపీపీ ఉంగ ప్రవీణ తదితరులు



సంతబొమ్మాళి: కొత్త సంవత్సర వేడుకల్లో జెడ్పీటీసీ సభ్యుడు పాల వసంతరెడ్డి, ఎంపీపీ రాజేశ్వరి



నందిగాం: కేక్ కట్ చేస్తున్న కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్



కాశీబుగ్గ: షిర్డీసాయి సంస్థాన్ ట్రస్టు చైర్మన్ దువ్వాడ శ్రీధర్‌కు బోకెలు అందజేస్తున్న పల్లెవాసులు



టెక్కలి: కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి, నాయకుడు రామ్మోహన్‌రావు శుభాకాంక్షలు తెలియజేస్తున్న నాయకులు



టెక్కలి: సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డికి శుభాకాంక్షలు చెబుతున్న అధికారులు



టెక్కలి: ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌కు పుస్తకాలు, పువ్వులతో శుభాకాంక్షలు చెబుతున్న చిన్నారులు, నాయకులు



ఇచ్ఛాపురం రూరల్: ఎంపీపీ బోర పుష్పకు శుభాకాంక్షలు చెబుతున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



వజ్రపుకొత్తూరు: వేడుకల్లో జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ పాలిన శ్రావణి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు



కంచిలి: మాజీ ఎమ్మెల్యే నరేష్‌కుమార్ అగర్వాలా దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న నాయకులు

నూతన సంవత్సరం వేడుకలు టెక్కలి, పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లో మిన్నంటాయి. శనివారం అర్ధరాత్రి ప్రారంభమైన సందడి ఆదివారం రోజంతా కొనసాగింది. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులను నాయకులు, కార్యకర్తలు, అధికారులు కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. అధికారులను వివిధ శాఖల సిబ్బంది కలిశారు. కేక్ కట్ చేసి 2023 ఏడాది ప్రారంభ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలాసలోని మంత్రి సీదిరి అప్పలరాజు క్యాంపు కార్యాలయం, కవిటి మండలం బల్లిపుట్టుగలోని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త సాయిరాజ్, టెక్కలిలో ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ఇళ్ల వద్ద నాయకులు, కార్యకర్తలు, అధికారులతో సందడి నెలకొంది.



టెక్కలి: వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు చింతాడ మంజుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న నాయకులు



కంచిలి: మాజీ ఎమ్మెల్యే నరేష్‌కుమార్ అగర్వాలా దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న నాయకులు



మందస: మంత్రి సీదిరికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఎంపీపీ దొక్కరి దానయ్య తదితరులు



వజ్రపుకొత్తూరు రూరల్: మంత్రి సీదిరి అప్పలరాజుకు శుభాకాంక్షలు చెబుతున్న మండల నాయకులు



ఇచ్ఛాపురం: వార్డు సచివాలయ సిబ్బందితో వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి

పండుగలా పింఛన్ల పంపిణీ



కంచిలిలో గవళపు వైకుంఠరావుకు పింఛన్ మొత్తం అందజేస్తున్న వలంటీర్



సోంపేట: పింఛన్ అందజేస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు తడక యశోద



వజ్రపుకొత్తూరు: పింఛన్లు అందజేస్తున్న సర్పంచ్ రత్నంబాలరాజు

కంచిలి: వైఎస్సార్ పింఛన్ కానుక పంపిణీ ప్రక్రియ ఆదివారం పండుగ వాతావరణంలో జరిగింది. తెల్లవారుజాము నుంచే వలంటీర్లు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ఈ నెల నుంచి పెంచిన 250 రూపాయలతో కలిపి రూ. 2,750 అందజేయడంతో ఆనందం వ్యక్తం చేశారు. కంచిలి మండల వ్యాప్తంగా పింఛన్ల పంపిణీ ప్రారంభమైంది.

సోంపేట: పలాసపురం గ్రామంలో జెడ్పీటీసీ సభ్యురాలు తడక యశోద వలంటీర్లతో కలిసి పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు శతశాతం నెరవేరుస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. పలాసపురం సర్పంచ్ తడక జోగారావు, వలంటీరు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: చీపుర్లపాడులో సర్పంచ్ నేతింటి అప్పలస్వామి, కోటబొమ్మాళిలో సర్పంచ్ కాల్ల సంజీవరావు పర్యవేక్షణలో వలంటీర్లు పింఛన్ల పంపిణీ చేపట్టారు. కార్యక్రమంలో పంచాయతీ ఈఓ ఆర్.యోగేశ్వరరావు, వలంటీరు శిమ్మ అప్పన్న పాల్గొన్నారు.

టెక్కలి: టెక్కలి మండలంలో ఉత్సాహంగా పింఛన్ల పంపిణీ జరిగింది. పెంచిన పింఛన్ మొత్తంతో కలిసి 2,750 రూపాయలు అందుకున్న వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత, కల్లుగీత కార్మికులు, మత్స్యకారులు, చర్మకారులు, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

వజ్రపుకొత్తూరు: మండల వ్యాప్తంగా పింఛన్లను పంపిణీ చేశారు. అమలపాడు గ్రామంలో సర్పంచ్ దున్న రత్నంబాలరాజు ఆధ్వర్యంలో 467 మందికి తొలిరోజు పింఛన్లను అందించారు. ఈ గ్రామంలో కొత్తగా 14 మందికి పింఛన్లను మంజూరు చేసినందుకు మంత్రి సీదిరి అప్పలరాజుకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. మండలానికి ఈ ఏడాది కొత్తగా 373 పింఛన్లు మంజూరయ్యాయి.కార్యక్రమంలో ఉప సర్పంచ్ కె.గిరిబాబు, డి.ఫిల్లీరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



కోటబొమ్మాళి: చీపుర్లపాడులో పింఛన్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్ అప్పలస్వామి



టెక్కలి: గోపినాథపురంలో వితంతువుకు పింఛన్ అందజేస్తున్న ఎంపీటీసీ సభ్యురాలు ఉషారాణి, వలంటీర్ వాడాన ఆశ తదితరులు



టెక్కలి : వంగర గిరిజన గ్రామంలో వృద్ధులకు పింఛన్ అందజేస్తున్న సర్పంచ్ ధనలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు మంగమ్మ, వలంటీర్ జనార్దన్

ప్రజలంతా సంతోషంగా ఉండాలి

- మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు



కాశీబుగ్గ: మంత్రి అప్పలరాజు దంపతులకు గజమాలతో సత్కరిస్తున్న అభిమానులు, నాయకులు



కాశీబుగ్గ: మంత్రికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న మెప్మా ఆర్పీలు, టీఎంసీలు..

కాశీబుగ్గ: ప్రజలంతా 2023 సంవత్సరంలో సుభిక్షంగా, సంతోషంగా ఉండాలని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఆకాంక్షించారు. పలాసలోని క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ఆదివారం కేక్‌కట్ చేసి మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సులతో ఎన్నో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. ఈ ఏడాది కూడా అన్ని సంక్షేమ పథకాలను వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం దిగ్విజయంగా అమలు చేస్తోందన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన ప్రకారం ఈ నెల నుంచి వివిధ పింఛన్లను పెంచి 2,750 రూపాయలను అందజేస్తున్నామన్నారు. ఈ ఏడాది బడుగు బలహీన వర్గాలకు మరింత ఆర్థిక భరోసా కల్పించేలా ప్రభుత్వం కార్యాచరణ రూపొందించిందన్నారు. ప్రజల శ్రేయస్సే సీఎం జగన్ ధ్యేయమన్నారు. కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

మొక్కలు నాటివేత



మర్రి మొక్కను నాటుతున్న దృశ్యం

కాశీబుగ్గ: నూతన సంవత్సరం సందర్భంగా అందరూ మొక్కలను నాటాలని పలాస నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘ అధ్యక్షుడు కొత్తపల్లి చిన్నాచారి అన్నారు. పలాస ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో గ్రీన్ ఆర్మీతో కలిసి రావి, మర్రి మొక్కలను ఆదివారం నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాటిన మొక్కలను సక్రమంగా సంరక్షించాలన్నారు. గ్రీన్ ఆర్మీ అధ్యక్షుడు బోనేల గోపాల్ మాట్లాడుతూ.. శుభాకాంక్షలు తెలియజేసేటప్పుడు నిర్జీవమైన బొకేలు, ప్లాస్టిక్ వస్తువులను గిఫ్టుగా ఇచ్చే బదులు సజీవమైన మొక్కలను బహుమతిగా ఇవ్వాలన్నారు. ప్రకృతి ప్రేమికుడు చిన్నాచారి మాట్లాడుతూ.. పర్యావరణ సమతుల్యత కోసం మొక్కలను నాటాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వజ్రాల విష్ణు, ఆచార్య, అరిపాక మధుబాబు, శ్రీనివాసరావు, లక్క పిట్ల, రాజునాబిల్లి రమణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మాట నిలబెట్టుకున్న సీఎం జగన్



పింఛన్ అందజేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, సమన్వయకర్త సాయిరాజ్

కవిటి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పింఛన్‌ను 2,750 రూపాయలకు పెంచి మరోసారి ఉదారత చాటుకున్నారని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త సాయిరాజ్ అన్నారు. బల్లిపుట్టుగ గ్రామంలో పెంచిన పింఛన్ నగదును లబ్ధిదారులకు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి లబ్ధిదారులతో కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీకన్య దొలాయి, యాజీ ఏఎంసీ చైర్మన్ రజనీకుమార్ దొలాయి, వజ్జ ప్రసాద్, మార్పు వెంకటేష్, వసంత పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరణలో మంత్రి అప్పలరాజు తదితరులు

కాశీబుగ్గ: నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ముఖ్యమంత్రి చిత్రంతో ఉన్న 2023 ఏడాది వైఎస్సార్‌సీపీ క్యాలెండర్‌ను మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఆవిష్కరించారు. నియోజకవర్గం పరిధిలో ప్రతి అభిమాని, కార్యకర్త ఇంటిలో క్యాలెండర్ కనిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బోర కృష్ణారావు, ఏఎంసీ చైర్మన్ పి.వి.సతీష్, సీహెచ్‌సీ చైర్మన్ డబ్బీరు భవానీశంకర్, రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్ మల్లా శ్రీనివాసరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ కోత పూర్ణచంద్రరావు, ఏఎంసీ చైర్మన్ పైల వెంకటరావు, కౌన్సిలర్లు బోర చంద్రకళ, పిచ్చుకల అజయ్, దున్న సత్యం పాల్గొన్నారు.